వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## సూరపు రాజు పల్లె ఎస్టీ కాలనీలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు: ధ్వజారెడ్డి



రైల్వే కోడూరు మే 30 ప్రభాతవార్త..

రైల్వే కోడూరు మండలంలోని సూరపు రాజు పల్లె ఎస్టి కాలనీలో త్రాగునీటి సౌకర్యం ఇక్కట్లుగా ఉన్న సమాచారం తెలుసుకున్న మండల ఉపాధ్యక్షులు రామిరెడ్డి ధ్వజారెడ్డి అత్యంత వేగవంతంగా ఎస్టీలు పడుతున్న శ్రమను గుర్తించి త్రాగునీటి సమస్యను పరిష్కరించినట్లు రామిరెడ్డి ధ్వజారెడ్డి తెలిపారు. ఎండాకాలన్నీ దృష్టిలో ఉంచుకొని త్రాగునీటికి ఇక్కట్లు పడుతున్న సందర్భంలో సంబంధిత ఆర్డబ్ల్యూఎస్ సిబ్బందికి ఆదేశించగా వేగవంతంగా నీటి సమస్యలను పరిష్కరించడం వలన ఎస్టీలు గ్రామస్తులు రామిరెడ్డి ధ్వజారెడ్డి ని అభినందించారు.

## ఓట్ల లెక్కింపుపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**- రాయచోటి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రంగస్వామి**



జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో

## ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు

**- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**- జూన్ 4వ తేదీ నుంచి కఠినమైన కర్ఫ్యూ అమలు**
**- జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్**



కడప క్రైం, మే 30, ప్రభాతవార్త: జూన్ 4న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద, కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే దారుల వవెంట సీసీ కెమెరాల నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని ప్రతి వ్యక్తి కదలికలు సీసీ కెమెరాలో రికార్డు చేస్తాయన్న విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలని సూచించారు. ఆ రోజు కఠినమైన కర్ఫ్యూ అమలు చేయబడుతుందని అత్యవసరమైన పరిస్థితుల్లో ఉంటే తప్ప ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రాకూడదని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎవరైనా బయటి వ్యక్తులకు, గుర్తు తెలియని వ్యక్తులకు, పాత నేరస్థులకు ఆశ్రయమిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జూన్ 6వ తేదీ వరకు నిబంధనలు అమలులో ఉంటాయని ప్రజలు పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు.

అప్పగించిన కౌంటింగ్ విధులను

## బాధ్యతాయుతంగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారిఅభిషిక్త్ కిశోర్**





రాయచోటి, మే 30, ప్రభాతవార్త:

సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అప్పగించిన కౌంటింగ్ విధులను చిత్తశుద్ధితో బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ఎం.అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, వివిధ శాఖల జిల్లా నోడల్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది తదితరులతో కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా వివిధ అంశాలలో అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాఫీగా పూర్తి చేసేందుకు అధికారులందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. వివిధ అంశాలలో ప్రతి అధికారికి వారు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మీడియా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంటు సెగ్మెంట్ నుంచి రౌండ్ వారి ఫలితాలను ఎప్పటికప్పుడు మీడియా కేంద్రానికి పంపాలని సంబంధిత ఆర్వోలను ఆదేశించారు. అలాగే సీసీ కెమెరాల ఏర్పాటు, నెట్‌వర్క్ ఏర్పాట్లు, అగ్ని ప్రమాదాల నివారణ, వైద్య శిబిరం, పార్కింగ్ అంశాలలో అప్పగించిన వవిధులను బాధ్యతగా పూర్తి చేయాలన్నారు. జూన్ 4న ఉదయం 5 గంటలకు కౌంటింగ్ కేంద్రంలో సిబ్బందికి 3వ దశ రాండమైజేషన్ చేస్తారని, కావునా కౌంటింగ్ సిబ్బంది అందరూ 5 గంటలకే కౌంటింగ్ కకేంద్రంలో ఉండాలన్నారు. ఉదయం 6 గంటలకు అబ్జర్వర్లు అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో ఈవీఎం స్ట్రాంగ్ రూంలు తెరుస్తారని, 8 గంటలకు పోస్టల్ బ్యాలెంట్, 8.30 గంటలకు ఈవీఎం కౌంటింగ్ మొదలవుతుందన్నారు. జూన్ 1వ తేదీకి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, 3వ తేదీ కౌంటింగ్ ప్రక్రియపై ట్రయల్ రన్ నిర్వహించి లోటుపాట్లను గుర్తించి సరి చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డీఆర్వో సత్యనారాయణ, రిటర్నింగ్ అధికారులు రంగస్వామి, హరిప్రసాద్, మోహన్‌రావు, రాఘవేంద్ర, లీలారాణి, కలెక్టరేట్ ఎలక్షన్ సూపరింటెండెంట్ నరసింహారావు, వివిధ శాఖల జిల్లా నోడల్ అధికారులు, ఏఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సమయంలో సందట్లో సడే మియా

## అధికార పార్టీ నేతల ఆక్రమణల పర్వం

**2 కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం దర్జాగా కబ్జా**
**రెవెన్యూ అధికారులకు భారీగా ముడుపులు**
**సచివాలయ ఉద్యోగులు చేతులు ఎత్తేశారు**

రాజంపేట అర్బన్, మే 30 ప్రభాతవార్త

విలువైన ప్రభుత్వ స్థలాలకు రక్షణ లేకుండా పోయింది. కోట్ల రూపాయల విలువైన స్థలాలకు లక్షల రూపాయలు ముడుపులు తీసుకుని రెవిన్యూ అధికారులు చేతులు ఎత్తేశారు. గ్రామపంచాయతీ స్థాయిలో కీలకమైన సచివాలయ వ్యవస్థ కూడా ఆక్రమణదారులకు జై కొట్టారు. ఇక ఎటు అధికారం వారి సొంతం. వారిని అడ్డుకునే వారు ఎవరు. అందుకే ఎన్నికల సమయంలో ఏమాత్రం లేకుండా జంకు బొంకు లేకుండా అవినీతి అధికారుల అండతో, అధికారి పార్టీ నేతల సహకారంతో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలంలో కాంప్లెక్స్ కట్టడంతో పాటు మరికొంత స్థలంలో నిర్మాణం పనులు చేపట్టేందుకు రంగం సిద్ధం చేశారు. ఆక్రముల పర్వం ఎక్కడో మారుమూల జరగలేదు. కొత్తగా నిర్మాణం నిర్మాణం జరగనున్న జాతీయ రహదారికి కూత వేటు దూరంలోనూ, ప్రధాన రహదారి పక్కనే ఆక్రమణల జోరు జరుగుతుంది.....

రాజంపేట మండలం వత్తలూరు రోడ్డులో కూచివారిపల్లె గ్రామపంచాయతీ పరిధిలో కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలము పెద్ద ఎత్తున ఉంది. ఈ రోడ్లో 20 ఏళ్ల క్రితం క్రితం ఎన్టీఆర్ కాలనీ ఏర్పాటు చేశారు. స్థానిక అవసరాల కోసం రోడ్డుకు పక్కనే ఈ విలువైన 50 సెంట్ల స్థలాన్ని అధికారులు వదిలేశారు. అటు వత్తలూరు ప్రధాన రహ దారిలోనూ, కోమ్మివారి పల్లకి వెళ్లే దారిలోనూ ఈ విలువైన ప్రభుత్వ స్థలం సర్వేనెంబర్ 594 లో వుంది. సబ్ డివిజన్ తర్వాత ఈ సర్వే నెంబర్ కొత్తగా 1584 గా రెవెన్యూ రికార్డులో ఉంది. నాలుగు నెలల క్రితం ఇదే సర్వే 4లో



వత్తలూరు రోడ్డులో ప్రభుత్వ స్థలంలో కట్టిన షాపింగ్ కాంప్లెక్స్

## ప్రభుత్వ బాలికల కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి



రాజుపాళెం,మే30,ప్రభాతవార్త. మండల పరిధిలోని కొర్రపాడు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలకు ఈఏడాది ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసినది.ఈవిషయమై పాఠశాల ప్రదానోపాధ్యాయులరాలు నాగేశ్వరి ఇతర ఉపాధ్యాలుతో కలిసి గురవారం మండలంలోని పలుగ్రామాలలో ప్రచారం నిర్వహించి పదవతరగతి పూర్తి చేసుకున్న బాలికలను కొర్రపాడు బాలికల జూనియర్ కళాశాలలో చేర్పించాలని వారి విధ్యకు,భద్రతకు భరోసా మేము అంటూ బాలికల ఇళ్ళకు వెళ్ళి వారి తల్లితండ్రులతో మాట్లాడి బాలికల ఉన్నత విధ్యకోసం మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు అయినదని దానిని మనం సద్వినరియోగం చేసుకుందామని మీబాలికల భవిష్యత్‌కు మేము ఉన్నామంటూ ప్రచారం చేశారు.మండలంలోని అన్ని గ్రామాలకు రవాణ సౌకర్యం,బస్సులు ఎప్పుడు అందుబాటులో ఉన్నాయని దూరప్రాంతాలకు వెళ్ళి ఖర్చుతో కూడుకున్న విధ్యను అభ్యసించేదానికన్నా మనకు అందుబాటులో ఉన్న కొత్తగా మంజూరైన కళాశాలో చదివి ఎలాంటి ఖర్చులేకుండా మంచి ఉన్నత చదువులు చదావాలని దానికి మేము భరోసా అంటూ బాలికలనువారి తల్లి తండ్రులతో వివిరంగా మాట్లాడి వారికి అవాహన కల్పించారు కొర్రపాడు ఉపాధ్యాయులు .ఈకార్యక్రమంలో వెంకటసుబ్బమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మూగవేధన...

**- తీవ్రమైన పశుగ్రాసం కొరత- నీటి కోసం విలవిలలాడుతున్న మూగజీవులు**
**- ఖాళీగా దర్శనమిస్తున్న నీటితొట్టెలు**
**- కోట్ల నిధులు వృధా**
**- ఆందోళనలో పశుపోషకులు**

3లో



ఘనంగాశ్రీ శ్రీ శ్రీ మహంకాళి అంకాళమ్మ తల్లి

## 23వ వార్షికోత్సవం





మైదుకూరు రూరల్,మే 30,ప్రభాతవార్త:

కడప జిల్లా మైదుకూరు పట్టణం పోరుమామిళ్ల రహదారి ఒనిపెంట రోడ్డు లో ఉన్న శ్రీశ్రీశ్రీ మహంకాళి అంకాళమ్మ తల్లి 23వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహణ,ఈ కార్యక్రమంలో శ్రీ శ్రీ శ్రీ అంకాలమ్మ దేవాలయ పున్నర్నిర్మాణ దాతలు కీర్తిశేషులు కశెట్టి నరసింహులు కుమారుడు కశెట్టి కిరణ్ కుమార్,ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు హోమము నిర్వహించారు.అనంతరం శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అంకాళమ్మ భక్తులకు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు.మైదుకూరు పట్టణ శ్రీ శ్రీ శ్రీ మహంకాళి అంకాళమ్మ దేవాలయ పెద్దల ఆధ్వర్యంలో భక్తులకు సౌకర్యార్థంఆలయంలో పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడమే కాకుండా అమ్మవారి దర్శనం నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ,మధ్యాహ్నం పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడంలో ప్రత్యేక పాత్ర నిర్వహించారు అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు రావడంతో గ్రామ పెద్దలు దగ్గర ఉండి వారికి సౌకర్యాలు అన్నదాన కార్యక్రమం నిర్వహణ త్రాగునీరు తదితర సౌకర్యాలు చూస్తూ భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

రాజకీయ నాయకులతో

## పోలీసు యంత్రాంగం భేటీ

**- ఎన్నికల ఫలితాలపై అల్లర్లు సృష్టిస్తే సహించం - డీఎస్పీ బాపూజీ**

చిట్వేలి, మే 30, ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడే క్రమంలో ఎలాంటి అల్లర్లు సృష్టించినా సహించేది లేదని డీఎస్పీ బాపూజీ పేర్కొన్నారు.

# ఓట్ల లెక్కింపుపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## - రాయచోటి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రంగస్వామి




రాయచోటి, మే 30, ప్రభాతవార్త:
ఓట్ల లెక్కింపుపై కౌంటింగ్ సిబ్బంది పూర్తి అవగాహన కలిగి ఉండాలని రాయచోటి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రంగస్వామి కౌంటింగ్ సిబ్బందికి సూచించారు. గురువారం రాయచోటి కలెక్టరేట్‌లోని స్పందన హాలులో ఓట్ల లెక్కింపుపై మాక్ కౌంటింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రంగస్వామి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి జూన్ 4వ తేదీ ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభమవుతుందన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ల ఓట్ల లెక్కింపు మొదలవుతుందని, తరువాత ఈవీఎంల ఓట్ల లెక్కింపును ప్రారంభించాలన్నారు. రాయచోటిలోని శ్రీ సాయి ఇంజినీరింగ్ కాలేజీలో జరిగే ఓట్ల లెక్కింపునకు రాజంపేట పార్లమెంటు మరియు జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలకు మొత్తం 12 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమంలో కౌంటింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని ఎన్నికల కమిషన్ ఆదేశాలకు అనుగుణంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ సిబ్బందికి, ఏజెంట్లకు, ఇతర అధికారులకు, ప్రతి ఒక్కరికి తప్పని సరిగా ఫొటో గుర్తింపు కార్డు కలిగి ఉండాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి సెల్‌ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. కౌంటింగ్‌లో ఎలాంటి చిన్న పొరపాటుకు తావివ్వకుండా ప్రక్రియ పారదర్శకంగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ కార్యక్రమాల నోడల్ అధికారులు డీపీవో ధనలక్ష్మి, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ నరసింహ కుమార్, కౌంటింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 1న హనుమాన్ జయంతి మహోత్సవాలు



మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :
పట్టణంలోని వరాల ఆంజనేయస్వామి ఆలయంలో జూన్1న శనివారం హనుమాన్ జయంతి మహోత్సవాలు వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 5గంటలకు అభిషేకం జరుగుతుందన్నారు. 6గంటలకు పాలాభిషేకం, పుషాభిషేకం జరుగుతుందన్నారు. పూజలకు విచ్చేసి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టణంలోని పిఅండ్‌టి కాలనీలో ఉన్న ఆంజినేయస్వామి ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి ఆకుపూజ ఘనంగా జరుగుతుందన్నారు.

# శ్రీవారినగర్‌లో నీటి ఎద్దడి మరమ్మత్తులకు నోచుకోని బోరు నీళ్ళతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని అనపగుట్ట వద్ద ఉన్న శ్రీవారినగర్‌లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. 20రోజులుగా బోరుమోటారు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు నీటిసమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బోరు మరమ్మత్తులు చేసి నీటిసమస్య తీర్చాలంటూ శ్రీవారినగర్ వాసులు రెండు రోజుల క్రితం మున్సిపల్ కార్యాలయానికి విచ్చేసి అధికారులకు విన్నవించారు. పట్టణ శివారు ప్రాంతంగా ఉంటున్న ఈ ప్రాంతంలో నీటిసమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ప్రైవేటు ట్యాంకర్లను ఆశ్రయించి రూ.500చొప్పున కొనుగోలు చేస్తున్నారు. సమీప ప్రాంతాల్లో కూడా మున్సిపల్ బోర్లు లేకపోవడంతో ప్రైవేటు ట్యాంకర్లే ఈ ప్రాంత వాసులకు దిక్కుగా ఉంటున్నాయి. మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులు స్పందించి శ్రీ అభయ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ముందున్న మున్సిపల్ బోరును వెంటనే మరమ్మత్తులు చేపట్టి శ్రీవారినగర్ వాసుల నీటిసమస్యను తీర్చాలని పలువురు కోరుతున్నారు. దీంతోపాటు పట్టణంలో పలు ప్రాంతాల్లో నీటిసమస్య ఉన్నట్లు తెలిపారు.

# డీబీటీ ద్వారా బ్యాంక్ ఖాతాలో పెన్షన్లు- ఎంపీడీవో కృష్ణమూర్తి



తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలోని వృద్ధాప్య, వితంతు, వికలాంగ పెన్షన్లను డీబీటీ ద్వారా వారి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు ఎంపీడీవో కృష్ణమూర్తి తెలిపారు. గురువారం ఆయన సచివాలయ ఉద్యోగులతో జరిగిన సమీక్షలో మాట్లాడుతూ మండలంలోని మొత్తం 6310 పెన్షన్లు 4625 మందికి డీబీటీ ద్వారా వారి ఖాతాలో జమతో పాటు మిగిలిన 1685 మంది పెన్షన్లు లబ్ధిదారులకు జూన్ 5వ తేదీ లోపు ఇంటింటికి తిరిగి పంపిణీ చేయడానికి సచివాలయ సిబ్బంది సిద్ధంగా ఉండాలని సూచించారు. అదే విధంగా సచివాలయ పరిధిలోని గ్రామాల్లో తాగునీరు సమస్యలు, పారిశుద్ధ్య సమస్యలు, అంటువ్యాధులపై నిఘా ఉంచి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమీక్షలో మండలంలోని పంచాయతీకార్యదర్శులు, సచివాలయఉద్యోగులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో అసభ్యకరమైన సందేశాలు పోస్టు చేయకండి

## - రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి



రాయచోటి గ్రామీణ, మే 30, ప్రభాతవార్త: సోషల్ మీడియా, వాట్సాప్ గ్రూపుల్లో అసభ్యకరమైన సందేశాలు, విద్వేషాలు రెచ్చగొట్టే సందేశాలు, ఫొటోలు పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్ పూర్తి బాధ్యత వహించాల్సి వస్తుందని వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాయచోటి అర్బన్ సీఐ సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఆలోచించి అడుగు వేయాలన్నారు. అసత్య ప్రచారాలు, విద్వేషాలు ప్రోత్సహించే పోస్టులు సృష్టించడం చట్ట విరుద్ధమన్నారు. అటువంటి పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# అడల్ట్ బీసీజీ టీకా పూర్తిగా సురక్షితం

## - 18 సంవత్సరాల వయసు గల ప్రతి ఒక్కరూ అర్హులే- డాక్టర్ అన్సారి



చిట్వేలి, మే 30, ప్రభాతవార్త:
చాప కింద నీరులా వ్యాపిస్తున్న టీబీ వ్యాధిని అంతం చేసేందుకై ప్రభుత్వం సిద్ధమైందని, అర్హత గల ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని ఈ టీకా పూర్తిగా సురక్షితమని డా.అన్సారీ పేర్కొన్నారు. ఇది వరకు చిన్న పిల్లలకు మాత్రమే వేసే ఈ టీకా ప్రస్తుతం 18 ఏళ్ల వయసు ఉన్న అందరికీ వేయనున్నట్లు తాను తెలిపారు. ప్రతి గురువారం అన్ని సచివాలయ ఆరోగ్య కేంద్రాలలో ఈ టీకా అందుబాటులో ఉంటుందన్నారు. ముఖ్యంగా 60 సంవత్సరాలు నిండిన వారు, మద్యపానం, ధూమపానం, ఇది వరకే క్షయ వ్యాధిని అధిగమించిన వారు మధుమేహ వ్యాధిగ్రస్తులు, బలహీన వ్యాధి నిరోధకత కలిగిన వారు, క్షయ వ్యాధిగ్రస్థులతో కలిసి జీవించే వారు ఈ టీకాను తప్పనిసరిగా వేయించుకోవాలన్నారు., ఈ కార్యక్రమంలో టీబీ సూపర్వైజర్ ఆర్.మల్లికార్జున, ఎంపీహెచ్‌ఎస్ ఇస్మాయిల్, ఏఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా వర్కర్ల పాల్గొన్నారు.

### రాజకీయ నాయకులతో

# పోలీసు యంత్రాంగం భేటీ

## - ఎన్నికల ఫలితాలపై అల్లర్లు సృష్టిస్తే సహించం - డీఎస్పీ బాపూజీ



చిట్వేలి, మే 30, ప్రభాతవార్త:
సార్వత్రిక ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడే క్రమంలో ఎలాంటి అల్లర్లు సృష్టించినా సహించేది లేదని డీఎస్పీ బాపూజీ పేర్కొన్నారు. చిట్వేలి మండల రాజకీయ నాయకులతో గురువారం స్థానిక పోలీసు స్టేషన్ పరిధిలో సీఐ సురేంద్రనాథ్‌రెడ్డి, స్థానిక ఎస్సై సుధాకర్‌తో కలిసి సమావేశం నిర్వహించారు. ఎన్నికల ఫలితాల పట్ల ప్రతి ఒక్కరూ సంయమనం పాటించాలన్నారు. గుంపులుగా ఉండడం, గొడవలు ప్రేరేపించడం నిసిద్ధమన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు ఎల్వీ మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి, మల్లిశెట్టి వెంకటరమణ, కూటమి నాయకులు లారీ సుబ్బరాయుడు, మాదాసు నరసింహ, గుత్తి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగుస్కూల్‌లో ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్‌డే



మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :
పట్టణ సమీపంలోని అమ్మచెరువుమిట్ట వద్ద ఉన్న వెలుగు ప్రత్యేక పాఠశాలలో గురువారం ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ మే 30న ప్రపంచ మల్టిపుల్ స్క్లెరోసిస్‌డేను జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ మల్టిపుల్ స్క్లెరోసిస్ అనేది మెదడు, వెన్నుముక, కళ్ళు నరాల దెబ్బతీసే ఓ దీర్ఘకాలిక వ్యాధి అన్నారు. దీని ప్రారంభ లక్షణాలు, బలహీనత, తిమ్మిరి, దిష్టి, మసకభారడం వంటివి ఉంటాయన్నారు. ప్రతి ఒక్కరు ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిబ్బంది, సోషల్‌వర్కర్ గీత, వృద్దులు, పిల్లలు పాల్గొన్నారుర.

# అగ్రహారంలో ఘనంగా గంగమ్మ జాతర



చిట్వేలి, మే 30, ప్రభాతవార్త: చిట్వేలి మండల పరిధిలోని కేస్ అగ్రహారంలో గంగమ్మ జాతర గ్రామ పెద్దలు గురువారం ఘనంగా నిర్వహించారు. బుధవారం నుంచే బంధుమిత్రుల రాకలు, గ్రామ పొలిమేర దేవతలు పోతురాజు ఊరేగింపుతో ఊరంతా జాతర కల కనిపించింది. గురువారం వేకువజామున అమ్మవారు గుడిలో కొలువు తీరారు. వేలాది మంది భక్తులు తమ మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వృషభాలకు ప్రత్యేక అలంకరణలు గావించి పందారపు బండ్లు సవారి అందరినీ ఆకట్టుకుంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# ఐకేపీలో భవాని శంకర్ సేవలు ప్రశంసనీయం

## - ఏపీఎం గంగాధర్



తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త:
తంబళ్లపల్లె మండలంలో ఐకేపీ (వెలుగు) మహిళా సంఘాల నిర్వహణలో కమ్యూనిటీ కోఆర్డినేటర్‌గా భవానీ శంకర్ చేసిన సేవలు ప్రశంసనీయమని ఏపీఎం గంగాధర్ కొనియాడారు. గురువారం కార్యాలయంలో సీసీ భవానీ శంకర్ పదవీ విరమణ కార్యక్రమం మహిళా సంఘాలు ఘనంగా నిర్వహించాయి. ఈ సందర్భంగా భవానీ శంకర్, సత్య లక్ష్మి దంపతులను పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఐకేపీలో ఎంతో మంది సీసీలు వచ్చారు కానీ భవానీ శంకర్ మహిళా సంఘాల రుణాలు మంజూరు, చెల్లింపులు, ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో ఆయనకు ఆయనే సాటని ఆయన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఇతర మండలాల ఏపీఎం, ఏపీవోలు, ఇంజినీర్లు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్పత్రి సమస్యలను పరిష్కరించండి సూపరింటెండెంట్‌కు సిపిఐ నాయకులు




మదనపల్లెక్రైం, మే 30 ప్రభాతవార్త :
మదనపల్లె ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో వున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని మెడికల్ సూపరింటెండెంట్‌కు సిపిఐ నాయకులు విన్నవించారు. గురువారం సూపరింటెండెంట్ ఛాంబర్‌లో ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలో సిటి స్కాన్ సౌకర్యం కల్పించటం, ఆస్పత్రికి వచ్చే రోగులకు రెఫర్‌లు చేయకుండా ఇక్కడే వైద్యం అందించటం, ఆస్పత్రిలో పనిచేసే స్టాఫ్ నర్సులు, ఎంఎన్‌ఓ, ఎఫ్‌ఎన్‌ఓలు, పారిశుద్ధ్య కార్మికులు, సెక్యూరిటీ గార్డులకు పెండింగ్‌లో వున్న వేతనాలు చెల్లించటం, రోగులకు నీటి సౌకర్యం కల్పించటం వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. దీనికి స్పందించిన సూపరింటెండెంట్ రాజు మాట్లాడుతూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆస్పత్రిలో స్కానింగ్ సౌకర్యం లేదని, ప్రైవేటు స్కానింగ్‌లతో ఎంవోయూ చేసుకుని రోగులకు ఉచితంగా స్కానింగ్ చేసే ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆస్పత్రి ఎడి ధాత్రీశ్వరిదేవి, ఆర్‌ఎంఓ ప్రసాద్‌రాజు, డిప్యూటి సూపరింటెండెంట్ విష్ణువర్ధన్, సిపిఐ నాయకులు క్రిష్ణప్ప, సాంబ, చంద్రశేఖర్, తిరుమల, మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం



జమ్మలమడుగు, మే 30, ప్రభాతవార్త:
యుక్త వయసు బాలికలు, తల్లులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రాజేశ్వరిదేవి సూచించారు. గురువారం జమ్మలమడుగు పట్టణంలోని నెహ్రూనగర్ అంగన్‌వాడీ కేంద్రం వద్ద రుతుక్రమం ఆరోగ్యం పరిశుభ్రత దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులకు, యుక్త వయసు బాలికలకు ఆరోగ్య సూచనలు, తీసుకోవాల్సిన పౌష్టికాహారం వంటి వాటిపై అవగాహన కల్పించారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహిస్తూ అవగాహన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, మహిళా పోలీసు శ్రీలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్త నాగమణి, ఆయా లక్ష్మీదేవి, కిశోర బాలికలు, తల్లులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ

## - ఏవో రమణ కుమార్



తంబళ్లపల్లె, మే 30, ప్రభాతవార్త: తంబల్లపల్లె మండలంలోని 21 పంచాయతీలలో ప్రతి రైతుకు ఖరీఫ్ వేరుశనగ విత్తన కాయలు స్థానికంగా గల రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపిణీ కార్యక్రమం ముమ్మరం చేసినట్లు వ్యవసాయాధికారి రమణకుమార్ తెలిపారు. గురువారం మండలంలోని ఎద్దులవారిపల్లె రైతు భరోసా కేంద్రంలో ఆయన రైతులకు వేరుశనగ సబ్సిడీ విత్తన కాయలు పంపిణీ చేపట్టారు. గతంలో రిజిస్టరు చేసుకున్న రైతులకు విత్తన కాయలు పంపిణీ జరుగుతోందని రైతులు తమ పాసు పుస్తకాల ద్వారా పర్మిట్లు పొంది విత్తన కాయలు పొందాలన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఏఈవో సురేష్, ఎద్దుల వారిపల్లి పంచాయతీలోని రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా వజ్రాల సుంకులమ్మ తల్లి తిరునాళ్ల



కమలాపురం, మే 30, ప్రభాతవార్త: కమలాపురం పట్టణం చెరువుకట్ట వద్ద వెలసిన పురాతన శ్రీవజ్రాల సుంకులమ్మ తల్లి తిరునాళ్ల గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. మొదట వజ్రాల సుంకులమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణతో పాటు హోమాలు, అభిషేకాలు, పూజా కార్యక్రమాలను ఆలయ కమిటీ నిర్వాహకులు అత్యంత భక్తి శ్రద్ధలతో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ తిరునాళ్లకు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలతో పాటు వివిధ జిల్లాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కాయ కర్పూరం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, చవ్వా రెడ్డి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నేత సంతప్‌ను చంపిన వారిని వెంటనే పట్టుకోవాలి

## - అన్నమయ్య కాంగ్రెస్ డీసీసీ చీఫ్ సెక్రటరీ అమీర్ డిమాండ్



రాయచోటి గ్రామీణ, మే 30, ప్రభాతవార్త: నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి రాజ్ సంపత్‌కుమార్ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ చీఫ్ సెక్రటరీ అమర్, పట్టణ అధ్యక్షుడు ఖాదర్ ఖాన్ గురువారం పేర్కొన్నారు. హిందూ పురానికి చెందిన కాంగ్రెస్ అనుబంధ ఎన్‌ఎస్‌యూఐ విద్యార్థి సంఘం జాతీయ కార్యదర్శి యువ న్యాయవాది సంపత్‌కుమార్ దారుణ హత్యకు గురై ధర్మవరం చెరువు ప్రాంతంలో మృతదేమం లభ్యమైన విషయం అందరికీ తెలుసని సంపత్ కుమార్ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయనను చంపిన వారిని పట్టుకొని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదల్ అధ్యక్షుడు షేక్ అమీర్, సేవాదళ్ సెక్రటరీ షేక్ సద్దాం హుసేన్ పాల్గొన్నారు.

# మహిళలకు రక్షణగా వన్ స్టాప్ సెంటర్



రాయచోటి గ్రామీణ, మే 30, ప్రభాతవార్త:
మహిళలకు రక్షణగా ఆపన్న హస్తంగా వన్‌స్టాప్ సెంటర్ నిలుస్తుందని సఖీ రాష్ట్ర కార్యాలయ సిబ్బంది విజయశ్రీ అన్నారు. గురువారం ఎస్‌ఎన్ కాలనీలోని వన్ స్టాప్ సెంటర్(సఖీ)ని పీడీ శశికళతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో ఉన్న మహిళలు, భర్త వేధింపులు, కుటుంబ కలహాలు ఉన్న మహిళలు వన్ స్టాప్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వన్ స్టాప్ సెంటర్‌కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. వన్ స్టాప్ సెంటర్ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ వివేక్, సూపరింటెండెంట్ లక్ష్మీదేవి, వన్‌స్టాప్ సెంటర్ అడ్మిన్ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి ఫిర్యాదుల పరిష్కారానికి గట్టి చర్యలు

## - ఫిర్యాదుల పరిష్కారమే లక్ష్యం



పెండ్లిమర్రి, మే 30, ప్రభాతవార్త: పెండ్లిమర్రి మండలంలోని ఇర్లపాడు గ్రామం, నందిమండలం తదితర గ్రామాల్లో ఉమ్మడి వైఎస్ఆర్ జిల్లా సూపరింటెండెంట్ ఇంజినీరు ఎస్.రమణ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ప్రజల ఫిర్యాదుల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకొని ప్రతి ఫిర్యాదు సాధ్యమైనంత వరకు పరిష్కార దశలో వెళ్లాలని తెలిపారు. ఇర్లపాడు గ్రామ ప్రాంతంలో పగటిపూట వెలుగుతున్న వీధి దీపాలు గమనించి వీధి దీపాలు పగటిపూట వెలగకుండా చర్యలు తీసుకోవాలని ఒక్క యూనిట్ విద్యుత్తు కూడా వృథా కాకూడదని సంబంధిత సిబ్బందిని మందలించారు. క్షేత్ర స్థాయిలో విద్యుత్తు సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు నా పర్యటన కొనసాగుతూనే ఉంటుందని సిబ్బందిని మరియు అధికారులను హెచ్చరించారు.

## హనుమాన్ జయంతి సంధర్భంగా ప్రత్యేక అలంకరణ

ముద్దనూరు, మే 30, ప్రభాతవార్త:
ముద్దనూరులోని స్థానిక ఉమ్మడిశెట్టి గార్డెన్స్ వద్ద గల శ్రీ వరదాంజనేయ స్వామి వారికి శనివారం నాడు హనుమజ్జయంతి సంధర్భంగాప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడిశెట్టి సురేష్ కుమార్, సుధాకర్ కుమార్, సుదర్శన్ కుమార్‌లు పేర్కొన్నారు. ఈ సంధర్భంగా శనివారంఉదయం 6గంటల నుండి స్వామి వారికి పంచామృత అభిషేకములు తదనంతరం గణపూజ, స్వస్తి పుణ్యాహవాచనం, కలశపూజ, మంటపారాధన, హనుమత్ హోమం, పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగం జరుగుతుందని తెలిపారు. అనంతరం స్థానిక భజన బృందములచే భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఉదయం11-16 నిమిషాల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కావున భక్తులందరూ ఈ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహంపొందాలను కోరారు.

## బీసీ టీకాలపై అవగాహన



ప్రొద్దుటూరు అర్బన్, మే 30, ప్రభాతవార్త: వయోజన బిసిజి టీకా కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని వైఎంఆర్ కాలనీ నందు బీసీజీ టీకా కేంద్రాలనుటీబీ సూపర్‌వైజర్ రాజరత్నం, సిద్ధారెడ్డి, కమ్యూనటి ఆర్గనైజర్ సుబ్బారెడ్డి పరిశీలించి బీసీజి టీకాల వల్ల ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించారు. బీసీజి వ్యాక్సి న్‌ముఖ్యంగా 60సంవత్స రములు పైబడిన వారు, సిగరెట్ త్రాగువారు, షుగర్ వ్యాధిగ్రస్థులు, పాత టీబీ పేషెంట్స్ వారి ఇంటిలోని సభ్యులు మరియు బీఎంపీ వ్యాల్యూ18కి తగ్గిన వారు వేసుకోవచ్చుని తెలిపారు. కాబట్టి అర్హత కలిగిన ప్రతి ఒక్కనూ స్వచ్ఛందంగా వచ్చి వేయించుకోవాలన్నారు. ప్రతి గురువారం బీసీజీ టీకాలు వేస్తారనితెలిపారు. ఈ సదవకాశాన్ని ప్రజలు 6వ సచివాలయ పరిధిలోని 146మంది ఈ టీకాలు వేయించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు హెల్త్ సెక్రటరీ జ్యోతి, ఆశాలుపాల్గొన్నారు.

## అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ పూర్తి చేయాలి

## జిల్లా అదనపు వైద్య ఆరోగ్య సేవ అధికారి డా.రవిబాబు



ఖాజీపేట, మే 30, ప్రభాతవార్త: ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని పుల్లూరు సచివాలయం మరియు ఖాజీపేట-2 సచివాలయంలో క్షయ వ్యాధి నివారణకుఇస్తున్న టీకాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా అదనపు వైద్య ఆరోగ్యసేవ అధికారి డాక్టర్ ఎస్.రవిబాబు సూచించారు. గురువారం పుల్లూరు, ఖాజీపేట గ్రామసచివాలయంపరిధిలో వేస్తున్న బిసిజి టీకా కార్యక్రమాన్ని డాక్టర్ ఆయేషాసుల్తాన మరియు డాక్టర్ ముబీన్ ఆధ్వర్యంలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవిబాబు మాట్లాడుతూఅడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్ కార్యక్రమం వేగవంతం చేయాలని ఆదేశించారు. టీకాలపై ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని సూచించారు. 18సంవత్స రాలుదాటిన ప్రత్యేకంగా వారిని గుర్తించి మరియు మధుమేహ వ్యాధి గ్రస్థులకు, ధూమపానం చేయువారికి, టిబి మందులు 5ఏళ్ల మందులు వాడిన వారికి వారి కుటుంబసభ్యులకు, 60ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికి మరియు బాడి మాస్ ఇండిక్స్ 18సంవత్స రాలపైన ఉన్నవారికి బిసిజి టీకాను ఉచితంగా వేస్తారని డాక్టర్ రవిబాబు తెలిపారు.ప్రతి గురువారం ప్రత్యేకంగా పెద్దలకి బిసిజి టీకా వ్యాక్సి న్ వేయబడుతుందని ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని టిబి రహిత భారతదేశంలో భాగస్వామ్యంకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి బి.నాగభూషణం, సూపర్‌వైజర్ బి.కృష్ణప్రియ, ఆరోగ్య కార్యకర్తలు శాంతమ్మ, వెంకటసుబ్బమ్మ, వెంకటేష్, ఆశలు నూర్జహాన్, సులోచన, చంద్రకళ, రాజేశ్వరి, ఝాన్సీ, పద్మావతి పాల్గొన్నారు.

## కౌంటింగ్ సందర్బంగా సమన్వయంతో మెలగండి

చిన్నమండెం, మే 30, ప్రభాత వార్త :
జూన్ 4న జరగనున్న ఎంపి, ఎమ్మెల్యే ఎన్నికల కౌంటింగ్ సందర్బంగా అందరూ సోదరాభావంతో సమన్వయంతో ఉండాలని రాయచోటి రూరల్ సిఐ తులసీరామ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన గురువారం సాయంత్రం స్థానిక పోలీసు స్టేషన్‌లో మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్ సందర్బంగా ఎలాంటి కొట్లాటలకు, గలాటలకు వెళ్లకూడదన్నారు. ఎవరినీ కించపరచి మాట్లాడవద్దన్నారు. అందరూ సమన్వయంతో కలిసిమెలసి ఉండాలని సూచించారు. అలాగే బాణసంచా కాల్చడం నిషేదమన్నారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం అందరిచేత ఎలాంటి అసాంఘిక చర్యలకు పాల్పడమని సోదరభావంతో ఉంటామని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రమేష్‌బాబు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలెరో - మహిళ మృతి

చిన్నమండెం, మే 30, ప్రభాత వార్త :
మండలంలోని కేశాపురం గ్రామం రెడ్డివారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద రాయచోటి - మదనపల్లె ప్రధాన రహదారిలో బుధవారం మధ్యాహ్నం బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలలోకి వెళ్లితే మదనపల్లెకు చెందిన షేక్. షబీన్ తాజ్ తన హోండా యాక్టీవా ద్విచక్ర వాహనంలో తన తల్లి హసీనా, తన తమ్ముని కుమారుడు 3 సంవత్స రాల అబ్దుల్ రహిమాన్‌తో కలిసి చిన్నమండెం మండలం సద్దలగుట్టపల్లెకు వస్తుండగా రెడ్డివారిపల్లె క్రాస్ వద్ద అతివేగంగా మదనపల్లె వైపు నుంచి వస్తున్న బొలెరో వాహనం ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. ఈ సంఘటనలో అందరూ రోడ్డుపై పడ్డారు. షేక్. హసీనాకు తలకు తీవ్ర గాయాలైయ్యాయి. వెంటనే రాయచోటి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే హసీనా మృతి చెందినట్లు వైద్యులు సూచించారన్నారు. మిగిలిని ఇరువురికి చికిత్స అందిస్తున్నారు. ఈ మేరకు మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్‌బాబు తెలిపారు.



## ప్రజలంతా వైఎస్ఆర్‌సీపీవైపే



తొండూరు, మే 30, ప్రభాతవార్త :
రాష్ట్రంలో ప్రజలంతా వైఎస్ఆర్‌సీపీవైపే ఉన్నారని తొండూరు మండల అధ్యక్షుడు భూమిరెడ్డి రవీంద్రారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మెజార్టీ అధికారులంతా వైఎస్ఆర్‌సీపీకి వ్యతిరేకంగా పనిచేశారన్న భావన ప్రజల్లో నెలకొందన్నారు. మహిళల పోలింగ్ పెరగడంతో చంద్రబాబుకు భయం పుట్టుకుందని, అదే మహిళల పోలింగ్ పెరగడంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గెలుపు ధీమా పెరిగిందన్నారు. మాచర్లలోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో గొడవలు జరిగాయని, ఓడిపోతామని చంద్రబాబు తన క్యాడర్ ద్వారా అల్లర్లు చేయించాడనిఆరోపించారు.ఎన్నికల్లో టీడీపీ చేసిన దౌర్జన్యాలను రాష్ట్ర ప్రజలంతా గమనించారన్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వమే ఖచ్చితంగా తిరిగి అధికారంలోకి వస్తుందని, జూన్ 9వ తేదీన సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## గుంతల దారితో ఇబ్బందులు



తొండూరు, మే 30, ప్రభాతవార్త : పులివెందుల-ముద్దనూరు ప్రధాన రహదారిలోని కృష్ణంగారిపల్లె బస్టాప్ వద్ద ప్రధాన రహదారిపై గుంతలు పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రధాన రహదారిలో ప్రతినిత్యం భారీ వాహనాలు, ద్విచక్రవాహనాలు, బస్సులు, ట్రాక్టర్లు అధికంగా తిరుగుతూ ఉంటాయి. ఈ రహదారిలో రైతులు వారికి అవసర నిమిత్తమై పైపులైను ఏర్పాటు చేయడం జరిగింది. దీంతో ఆ పైపులైను పగిలిపోవడంతో నీరు బయటకు రావడం జరుగుతుంది. దీంతో గుంతలు గుంతలు పడ్డాయి. ఈ గుంతలను రైతులు పూడ్చలేరు సంబంధిత అధికారులు కూడా మరమ్మతులు చేయలేదు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అదే విధంగా రాత్రి సమయాల్లో చాలా మంది ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేసి ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పులివెందుల, మే 30, ప్రభాతవార్త : పులివెందుల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ సబ్‌స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ హాస్పిటల్ ఫీడర్ కింద కరెంటు లైన్ల మరమ్మతుల కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని జేఈ రమేష్ తెలిపారు. శుక్రవారం ఉదయం 9.00 నుండి 11.00గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## బీసీజీ వ్యాక్సినేషన్‌పై ప్రజలకు అవగాహన



పులివెందుల, మే 30, ప్రభాతవార్త : పులివెందుల డివిజన్‌లోని నగరిగుట్ట, పట్టణ ప్రాథమిక వైద్యశాల పరిధిలోని పెద్దరంగాపురం సచివాలయం, వాసవికాలనీల్లో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఖాజామొహిద్దిన్ ఆధ్వర్యంలో పీసీపీఎన్‌డిటి యాక్టు, అడల్ట్ బీసీజీవ్యాక్సినేషన్‌పై గురువారం అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో డాక్టర్ ఖాజా మొహిద్దిన్ ఆయా చట్టాల గురించి వివరించారు. పులివెందుల డివిజన్‌లో 14 అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలున్నాయని, వాటిలో 4 గవర్నమెంట్ స్కానింగ్, 10 ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలున్నాయన్నారు. జిల్లా కలెక్టరు, డీఎంహెచ్‌వో ఆదేశాల ప్రకారం ప్రతి నెలా ప్రైవేటు హాస్పిటల్స్ స్కాన్ కేంద్రాలను పర్యవేక్షిస్తున్నామన్నారు. సెకండ్ ట్రై మిస్టర్ అబార్షన్స్‌ను ఆడిట్ చేస్తున్నామన్నారు. డెకాయ్ ఆపరేషన్ ద్వారా ప్రైవేటు స్కాన్ సెంటర్లపై నిగా పెడుతున్నట్లు తెలిపారు. డిప్యూటి డెమో రమణమ్మ మాట్లాడుతూ ఆడబిడ్డ, మగబిడ్డ పుట్టుకకు కారణం మగవారే అని తెలుసుకోవాలన్నారు. చందమామ లేని ఆకాశం ఆడబిడ్డలేని ఇళ్లు శూన్యమని గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం గురించి గర్భవతులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఏఎన్ఎం సునీత, ప్రశాంతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజలు అనవసరంగా బయట వీధులలో తిరగరాదు



పులివెందుల, మే 30, ప్రభాతవార్త :
పులివెందుల పట్టణ పోలీసుస్టేషన్ పరిధిలో 144సెక్షన్, పోలీసు 30యాక్టు అమలులో ఉన్నందున కర్ఫ్యూ తరహా వాతావరణం ఉంటుందని, ప్రజలు అనవసరంగా ఎవరు కూడా బయట వీధులలో తిరగవద్దని అర్బన్ సీఐ శంకర్‌రెడ్డి తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కౌంటింగ్ జరిగే జూన్ 4వ తేదీన అన్ని దుకాణాలు, హోటళ్లు మూసివేయాలని తెలిపారు. జూన్ 3వ తేదీ నుండి 5వ తేదీ వరకు అన్ని లాడ్జిల యజమానులు, ఫంక్షన్ హాల్ యజమానులు ఎట్టి పరిస్థితుల్లోను పోలీసుల అనుమతి లేకుండా ఎవరికీ గదులు అద్దెకు ఇవ్వవద్దని సూచించారు. విజయోత్స వ సభలకు, ర్యాలీలకు, ఊరేగింపులకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదన్నారు. అన్ని పార్టీల కార్యాలయాల వద్ద తగిన బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. నిబంధనలు అందరు పాటించి శాంతి భద్రతల విషయంలో పోలీసు వారికి సహకరించాలని ఆయన కోరారు.

## దివ్యాంగులకు ఇంటి వద్దకే పెన్షన్

పులివెందుల రూరల్, మే 30, ప్రభాతవార్త : దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు జూన్ నెల సామాజిక పెన్షన్ ఇంటి వద్దనే అందిస్తారని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి శుక్రవారం తెలిపారు. మిగిలిన లబ్ధిదారులందరికీ జూన్ నెల మాసానికి సంబంధించిన పెన్షన్ బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 7350మంది పెన్షన్‌దారులుండగా 4836మందికి బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని, మిగిలిన 2514మందికి సచివాలయ సిబ్బంది వచ్చి ఇంటి వద్దనే పెన్షన్లు అందిస్తారన్నారు. అలాగే 80ఏళ్లు పైబడిన వారికి, ఆధార్‌కార్డు బ్యాంకు ఖాతాకు అనుసంధానం కాని వారికి ఇళ్ల వద్దనే పెన్షను ఇస్తామన్నారు. ఈ విషయాన్ని లబ్ధిదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

## కౌమారదశపై అవగాహన కలిగి ఉండాలి



వేంపల్లె, మే 30, ప్రభాతవార్త :
రుతుక్రమం అనేది మహిళల శరీరంలో జరిగే సహజ ప్రక్రియ అని, కౌమారదశ బాలికలకు అవగాహన కలిగి ఉండాలని ఐసీడీఎస్ సూపర్‌వైజరు నాగరత్న పేర్కొన్నారు. మండలంలోని నందిపల్లెలో మహిళలు, బాలికలకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుతుక్రమం పట్ల ఉన్న మూఢనమ్మకాలను, అపోహాలను విడనాడాలని కోరారు. అవగాహన లోపం వల్ల నిరుపేదలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నాగస్వర్ణ, అంగన్వాడీ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలి



వేంపల్లె, మే 30, ప్రభాతవార్త :
ప్రతి ఒక్కరు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని వేంపల్లె ఎంఈవో స్టాలిన్ తెలిపారు. గ్రంథాలయంలో వేసవి శిక్షణ ముగింపు సందర్భంగా నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలన్నారు. పిల్లలు సమయాన్ని వృథా చేసుకోకుండా ఇక్కడ లభించే పుస్తకాలను చదివి జ్ఞానం పెంచుకోవాలని తెలిపారు. పలు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారిణి వనజకుమారి ఆధ్వర్యంలో బహుమతులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలి



వేంపల్లె, మే 30, ప్రభాతవార్త :
రౌడీషీటర్లు తమ ప్రవర్తన మార్చుకోవాలని పులివెందుల డీఎస్పీ వినోద్‌కుమార్ హెచ్చరించారు. గురువారం వేంపల్లె పోలీసుస్టేషన్‌లో రౌడీషీటర్లకు ఆయన కౌన్సె లింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రౌడీషీటర్లు తమ ప్రవర్తనను మార్చుకుని సమాజంలో విలువలు పెంచుకోవాలన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. నేరస్థులు, రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని కోరారు. అంతేకాకుండా ర్యాలీలు, రాస్తారోకోలు, విజయోత్స వాలు, బాణసంచా కాల్చడం, సంబరాలు చేసుకోవడం నిషేధించడమైందన్నారు. బెట్టింగులకు పాల్పడకుండా ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ చాంద్‌బాషా, ఎస్సై ప్రవీణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన వంటను అందించాలి

## వంట ఏజన్సీ నిర్వాహకులకు ఒక్కరోజు శిక్షణ

## ఎంఈఓ-2 అరుణ,డిఆర్పీ ప్రసాద్ రెడ్డి



సిద్దవటం,మే 30,ప్రభాతవార్త:
విద్యార్థులకు నాణ్యమైప వంటను అందించాలని వంట ఏజన్సీ నిర్వాహకులకు ఎంఈఓ-2 అరుణ,డిఆర్పీ ప్రసాద్ రెడ్డి లు సూచించారు.సిద్దవటం మండలంలోని భాకరాపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో గురువారం వంట ఏజెన్సీ నిర్వాహకులకు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదరికం విద్యకు అడ్డుకారాదని తలచిన రాష్ట్ర ప్రభుత్వం అన్ని పాఠశాలల్లో విద్యను అభ్యసించే విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు.అన్ని దానాల్లో కన్నా అన్నదానం గొప్పదన్నారు.విద్యార్థులకు మంచి పోషక విలువలతో కూడిన ఆహారం అందించాలన్న ఉద్దేశ్యంతో విద్యార్థులకు ప్రభుత్వం మెనూను నిర్దేశించిందన్నారు.మెనూ ప్రకారం వంట ఏజన్సీ నిర్వాహకులు భోజనం అందించాలన్నారు.ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో తిరుపతి తాజ్ హోటల్ తరహాలో భోజనం అందించేందుకు డెమో ద్వారా వీక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.విద్యార్థులకు సైన్స్ పరంగా విటమిన్లు,ప్రోటీన్లు,పోషక విలువలు ఎందులో ఉన్నాయో వివరించారు.ఎక్కువ సేపు బియ్యం నాన బెట్టకూడదని,ఎక్కువ సార్లు బియ్యం కడగవద్దని సూచించారు.భోజనంతో పాటుగా పిల్లలకు అందించే అరటిపండు,బొప్పాయ,క్యారెట్,చిక్కీలు,రాగి జావ,గుడు,ఆకు కూరల వల్ల కలిగే లాభాల గురించి వారు వివరించారు.ఈ కార్యక్రమంలో కంప్యూటర్ ఆపరేటర్ సురేష్,గౌతమి, అరొంటెంట్ హుమలత,అటెండర్ సుకన్య సీఆర్పీలు నూజత,హిమవతి,రాజేశ్వరి,కవిత,ఐఆర్టీ ఉపాధ్యాయిని పద్మావతి,వంట ఏజన్సీ నిర్వాహకులు,ఎంఈఓ కార్యాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.


వార్త CLASSIFIEDS వార్త

CHANGE OF NAME

★ నా పేరు దూదిమని భావన శృతి S/o దూదమని వరప్రసాద్ నా మునుపటి పాస్‌పోర్టులో నా ఇంటి పేరు ప్రస్తావించబడలేదు, నేను కొత్త పాస్‌పోర్టులో నా ఇంటి పేరును జోడించాలనుకుంటున్నాను (Ro.No.8896)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


# మూగవేధన...

## - తీవ్రమైన పశుగ్రాసం కొరత

## - నీటి కోసం విలవిలలాడుతున్న మూగజీవులు

## - ఖాళీగా దర్శనమిస్తున్న నీటితొట్టెలు

## - కోట్ల నిధులు వృధా - ఆందోళనలో పశుపోషకులు



ముదివేడు క్రాస్‌లో మేతలేక సుదూరు ప్రాంతానికి తరలిస్తున్న పశువులు

మదనపల్లె. మే 30 ప్రభాతవార్త :
పశ్చిమ మండలాల్లో వేసవి తీవ్రతకు మనుషులతో పాటు ఇటు మూగజీవులపై కూడా తీవ్ర ప్రభావాన్నే చూపుతోంది. ఓవైపు మేత కరువై..మరో వైపు దాహార్తిని తీర్చుకునేందుకు చెరువులు, కుంటల్లో నీరులేక జీవాల వేదన వర్ణానాతీతంగా మారింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో పశుగ్రామం కొరత తీవ్రమైంది. వరుస కరువు పరిస్థితుల కారణంగా గ్రాసం కరువై రైతన్నలకు పశుపోషణ భారంగా మారింది. మరోవైపు మూగ జీవాలకు నీటి కొరత ఏర్పడింది. దీంతో పశువులు, గొర్రెల కాపరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాటర్‌షెడ్ పథకాల్లో భాగంగా రూ.లక్షలాది రుపాయలు వెచ్చించి నిర్మించిన నీటి తొట్టెలు శిథిలావస్థకు చేరుకొని ఖాళీగా దర్శనమిస్తున్నాయి. పశువులకు, గొర్రెలు, మేకల పోషణకు సరిపడినంత పశుగ్రాసం కాని, ఎండుమేత, సమీకృతదాణా అందుబాటులో లేనదన్నది అఇకారులే చెప్పిన మాట, దీనికితోడు పశుగ్రాసానికి అవసరమయ్యే వరి, మొక్కజొన్న, వేరుశెనగ సాగు విస్తీర్ణం కూడ తగ్గిపోవడంతో పశుగ్రాసం కొరత తీవ్రమైంది. మండలంలోని పలు ప్రాంతాల్లోని కొండల్లో జింకలు, అడవిపందులు, నక్కలు, నెమళ్ళు వంటి జంతువులు, పక్షులు జీవిస్తున్నాయి. అయితే వీటికి కనీసం తాగడానికి నీటి వనరులు అటవీప్రాంతంలో లేకపోవడంతో ఇటీవల జనారన్యంలోకి వస్తున్నాయి. దీంతో రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన దాఖలాలు ఉన్నాయి. మరోవైపు ఇదే అదనుగా వేటగాళ్ళు వీటిపై విరుచుక పడుతున్నారు. ఫలితంగా అవి ప్రాణాలు కోల్పోయో పరిస్థితులు నెలకొన్నాయి. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు చాలా ప్రాంతాల్లో రైతులు పాడి పశువులు, గొర్రెలు, మేకలు పెంపకం ద్వారా వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు. అయితే గతంలో మునుపెన్నడూ లేని విధంగా ఈ సంవత్స రం పశుగ్రాసం కొరత తీవ్రంగా ఏర్పడింది. దీంతో పశుపోషణకు రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కరువు దెబ్బకు తాగునీరు, మేత సక్రమంగా అందకపోవడంతో మూగజీవాలు విలవిలలాడుతున్నాయి.

### గడ్డి ధరలకు రెక్కలు :

పశ్చిమ ప్రాంతాల్లో వరి సాధారణంగా అనుకొన్న సాగుకన్నా సగానికి సగం పైగా విస్తీర్ణం పడిపోవడంతో పశుగ్రాసం ధరలకు రెక్కలు వచ్చాయి. దీంతో పశుగ్రాసాన్ని అన్నదాతలు కొనలేని పరిస్థితి నెలకొంది. వరి ఎకరాకు ఒక టన్ను గ్రాసం దిగుబడి వచ్చే అవకాశం ఉంటుంది. దీంతో గతంలో ఎకరా గడ్డి రూ.10నుంచి 20వేల లోపు ఉండేది అయితే ఈ ఏడాది అదే ఎకరా వరిగడ్డి ధర : రూ.15నుంచి 25వేలవరకు పలుతుకోంది. దీంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితుల్లో పడిపోయారు. ఫలితంగా పశువుల పోషణ భారంగా మారిందని రైతన్నలు వాపోతున్నారు. దీంతో పశువుల పోషణ భారంగా మారిందని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే పాడినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న అనేకమంది సామాన్య పాడి రైతులు గత్యంతరం లేక పశువు లను కభేళాలకు తరలిస్తున్నారు. ఇక మేకలు, గొర్రెలు, ఎక్కువగా బయట ప్రాంతాలకు తరలిపోతున్నాయి. దీన్ని ఆసరాగా చేసుకొని వ్యాపారులు సైతం పశువులను తక్కువ ధరలకే కొనుగోలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పశుసంపద రక్షణ కోసం చర్యలు చేపట్టి పశుపోషకులను, మూగజీవాలను ఆదుకోవాలని రైతన్నలు కోరుతున్నారు.



తంబళ్లపల్లె మండలంలో
ఖాళీగా దర్శనమిస్తున్న నీటితొట్టె



పశ్చిమాన ఎండుగడ్డిని కొనుగలు చేసుకొని ట్రాక్టర్‌పై
తీసుకెలుతున్న రైతన్నలు

## వివాహ నిశ్చితార్థ కార్యక్రమంలో సగువాసి ప్రసాద్‌బాబు



రాయచోటి గ్రామీణ, మే 30, ప్రభాతవార్త:
రాయచోటి పట్టణం సుధా ఈవెంట్స్‌లో గురువారం మున్సిపల్ ఉద్యోగి అజంతుల్లా కుమార్తె వివాహ నిశ్చితార్థ వేడుకలకు రాష్ట్ర టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి తెదేపా సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పుట్‌బాల్ జట్టుకు 22మంది క్రీడాకారులు ఎంపిక




మదనపల్లె, మే 30 ప్రభాతవార్త :
పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన జిల్లా జూనియర్ బాలుర పుట్‌బాల్ జట్టు ఎంపికలో 22మంది క్రీడాకారులు ఎంపికైనట్లు అసోసియేషన్ సభ్యులు దిలీప్, మురళీధర్, మహేందర్‌లు తెలిపారు. పుట్‌బాల్ జట్టు ఎంపికకు జిల్లా నలుమూలల నుంచి 70మంది క్రీడాకారులు పాల్గొనగా 22మంది ఎంపికయ్యారన్నారు. శుక్రవారం నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు క్యాంపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎంపికైన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీల్లో పాల్గొంటారన్నారు.

## మహిళ మెడలో గొలుసు చోరీ

మదనపల్లెక్రైం, మే 30 ప్రభాతవార్త :
మహిళ మెడలో గొలుసు చోరీ చేసిన సంఘటన గురువారం మదనపల్లెలో చోటుచేసుకుంది. తాలుకా సిఐ శేఖర్ కథనం మేరకు వివరాలిలా వున్నాయి. పట్టణ శివారులోని పప్పిరెడ్డిగారిపల్లికి చెందిన రామాచారి భార్య యనమల రత్నమ్మ (50) ఇంటికి సమీపంలో దుకాణం నిర్వహిస్తున్నది. గురువారం ఉదయం రత్నమ్మ దుకాణం వద్ద వుండగా గుర్తుతెలియని వ్యక్తి వచ్చి వాటర్ ప్యాకెట్ కావాలంటూ రూ.50ల నోటు ఇచ్చాడు. దీంతో రత్నమ్మ చిల్లర ఇవ్వటానికి ప్రయత్నిస్తుండగా అమె మెడలో వున్న గొలుసును లాగటానికి ప్రయత్నించాడు. ఆ సమయంలో రత్నమ్మ ప్రతిఘటించటతో గొలుసు రెండుగా తెగిపోగా, ఒక ముక్కను తీసుకుని దొంగ పారిపోయాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

## కేంద్రంలో ఇండియా కూటమిదే అధికారం!



కడప వైద్యవిభాగం, మే 30, ప్రభాతవార్త:
దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచార ఘట్టం నేటితో ముగియనున్నది. ఇప్పటికే ఆరు విడతల్లో దేశ వ్యాప్తంగా ఎన్నికలు జరగగా జూన్ 1 ఏడో విడత ఎన్నికలు 57 పార్లమెంటు నియోజకవర్గాల్లో జరుగుతున్నది. జూన్ 4వ తేదీన వెలువడే ప్రజా తీర్పు కొరకు యావత్ దేశ ప్రజలు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. పార్లమెంటులో మొత్తం 543 లోక్ సభ స్థానాలకు గాను 272 స్థానాలు కైవసం చేసుకున్న కూటమే కేంద్రంలో అధికారం చేపడుతుంది. ఆ దిశగా మ్యాజిక్ ఫిగర్‌కు చేరువగా ఇండియా కూటమికి ఫలితాలు వచ్చే అవకాశాలున్నాయని తెలియవస్తోందని సంఘ సేవలకు సయ్యద్ సలావుద్దీన్ తెలిపారు. జూన్ 4వ తేదీ వరకు వేచి చూద్దాం ఎవరి అంచనాలు ఎలా ఉన్నాయో అన్నారు.

## రాజంపేట సబ్ జైలు మరియు బద్వేలు సబ్ జైలు తనిఖీ

కడప లీగల్, మే 30, ప్రభాతవార్త: రాజంపేట సబ్ జైలును మరియు బద్వేలు సబ్ జైలును గురువారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కడప వారు న్యూఢిల్లీ మరియు ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంట గదిని, టాయిలెట్లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగింది. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మరియు బద్వేలు సబ్ జైల్ సూపరింటెండెంట్ మరియు ఖైదీలు పాల్గొన్నారు

## బీసీజీ టీకాతో క్షయ వ్యాధిని నివారించవచ్చు



రామాపురం, మే 30, ప్రభాతవార్త: బీసీజీ టీకాతో క్షయ వ్యాధిని నివారించుకోవచ్చని అన్నమయ్య జిల్లా క్షయ వ్యాధి నివారణ కోఆర్డినేటర్ చెన్నారెడ్డి అన్నారు. మండలంలోని నల్లగుట్టపల్లి సబ్ సెంటర్ పరిధిలోని కర్ణపు వాండ్లపల్లి వ్యాక్సిన్ ప్రోగ్రాంలో ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన వారిలో బీపీ, షుగర్ వ్యాధులు ఉన్న వారికి 60 సంవత్సరాలు పైబడి వారికి బీసీజీ టీకా ఇవ్వడం వలన క్షయ వ్యాధి రాకుండా నివారించవచ్చన్నారు. టీకాలను గ్రామాల్లో 60 సంవత్సరాలు నిండిన వారికి 18 సంవత్సరాలు నిండిన షుగర్, బీపీ ఉన్న వారు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టీబీ నివారణ సూప్‌వైజర్ హరి, ఎంఎల్‌హెచ్‌పీ శ్రావణి, ఏఎన్ఎం నాగవేణి, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని వినతి

ప్రొద్దుటూరు క్రైం, మే 30, ప్రభాతవార్త: రాష్ట్రంలో రోజు రోజుకు భూగర్భ జలాలు క్షీణించి ప్రమాదకరంగా మారుతోందని దీనిని అధికమించడానికి భవిష్యత్తు తరాలకు తాగునీరు సమస్య లేకుండా ఉండేందుకు ప్రతి ఇంటికి ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలని మహబూబ్ షరీఫ్ అన్నారు. అక్రమ నీటి కొళాయి కెనక్షన్లు తొలగించాలని వాటర్ ప్లాంట్లకు తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని చెరువులు, కుంటలు, కాలువలు ఆక్రమించిన వారిపై క్రిమినల్ నమోదు చేసి ఆక్రమణలను తొలగించాలని ఎంపీడీవోకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో శేఖర్, బాషా, పుల్లయ్య, రవి, కిశోర్, దస్తగిరి, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేత అక్బర్ కుటుంబానికి కిశోర్‌కుమార్‌రెడ్డి పరామర్శ

కలికిరి, మే 30, ప్రభాతవార్త: కలికిరి పంచాయతీ చెరువుముందర పల్లికి చెందిన తెదేపా సీనియర్ నేత అక్బర్ కుటుంబాన్ని గురువారం తెదేపా ప్రధాన కార్యదర్శి నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి పరామర్శించారు. టీడీపీ సీనియర్ నేత అక్బర్ (60) తెదేపాకు వీరాభిమాని. ఇటీవల అక్బర్ అనారోగ్యంతో బాధపడుతూ హఠాత్తుగా మృతి చెందాడు. కిశోర్‌కుమార్‌రెడ్డి విజయానికి సైతం అక్బర్ ఎంతో కృషి చేశాడు. అక్బర్ మృతి సమాచారం తెలుసుకున్న కిశోర్‌కుమార్‌రెడ్డి గురువారం వారి గృహానికి వెళ్లి అక్బర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం అక్బర్ కుటుంబానికి తమ కుటుంబం అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కలికిరి మండలం టీడీపీ

## రాజంపేటలో వీధి కుక్కల స్వైర విహారం ఉస్మానగర్లో బాలుడికి తీవ్ర గాయాలు



రాజంపేట అర్బన్, మే 30 ప్రభాతవార్త
రాజంపేట పట్టణంలోని ఉస్మాన్ నగర్లో ఆడుకుంటున్న బాలుడిని కుక్కలు తీవ్రంగా గాయపరిచాయి. బాలుడి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నందున మెరుగైన చికిత్స కోసం తిరుపతికి తరలించి చికిత్స అందించారు. అదృష్టవశాత్తు ప్రస్తుతం అబ్బాయి ఆరోగ్య పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిసింది. కుక్కల స్వైరవిహారంతో పట్టణ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలమీదకు వస్తుందని ఆందోళన వ్యక్తం అవుతోంది. గురువారం ఉదయం వీధిలో ఆడుకుంటున్న బాలుడిని వీధి కుక్కలు దాడి చేశాయి. తీవ్ర గాయాలు కావడంతో బాలుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్య సిబ్బంది సూచించడంతో తిరుపతికి తరలించారు. ఇకనైనా కుక్కల విషయంలో మున్సిపల్ శాఖ వారు కఠినంగా వ్యవహరించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. వీధి కుక్కలు అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ పట్టణ కార్యదర్శి అబూబకర్ కోరారు.

## రాజంపేటలో బీసీజీ వ్యాక్సినేషన్ ప్రారంభం



రాజంపేట అర్బన్, మే 30 ప్రభాతవార్త
రాజంపేట పట్టణంలో రాష్ట్ర ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం బీసీజీ అడల్ట్ వాక్సినేషన్ ప్రారంభించడం జరిగింది. ఈ వాక్సిన్ 18 సంవత్సరాలు నిండిఉండాలి. వ్యాక్సినేషన్ వేపించుకోవాల్సిన వారు 60 సంవత్సరాలు నిండిన వారు, షుగర్ పేషెంట్లు, పొగ తాగే వారు, చికిత్స కాలం పూర్తయిన టీబి పేషెంట్లు, టీబి పేషెంట్లు క్లోజ్ కాంటాక్ట్స్, బిఎంఐ పేషెంట్స్ వేసుకోవాలని అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ శైలజ కోరారు, ఈడిగ పాలెం, మన్నూరు, ఆర్ఎస్ రోడ్, కొలిమి స్ట్రీట్, సచివాలయం పట్టణం నందు సచివాలయాలను వ్యాక్సినేషన్ ఎలా జరుగుతుందో తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ అశోక్, టీబీ సూపెర్వైసోర్ జయ ప్రకాష్ ,జగన్ పాల్గొన్నారు.

## ఘనంగాశ్రీ శ్రీ శ్రీ మహంకాళి అంకాళమ్మ తల్లి

# 23వ వార్షికోత్సవం



## పాత కక్షలతో 25 మామిడి చెట్ల పీకివేత,



రైల్వేకోడూరు మే 30 ప్రభాతవార్త..
రైల్వే కోడూరు మండలంలోని రెడ్డివారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న కస్తూరి శ్రీనివాసులు నాయుడు కి చెందిన 25 మామిడి చెట్లు ను గత రాత్రి గడికోట విశ్వేశ్వర్ నాయుడు అతను అనుచరులతో పూర్తిస్థాయిలో జెసిబి యంత్రంతో పీకి వేసినట్లు సంబంధిత పోలీసు అధికారులకు సమాచారం అందింది. ఈ సందర్భంగా సిఐ టి బాబు, ఎస్సై డాక్టర్ నాయక్ ఆధ్వర్యంలో విచారణ చేపట్టి కేసు నమోదు చేస్తున్నట్లు వారు తెలిపారు. అయితే గత కొన్ని సంవత్సరాలుగా వీరు ఇరువురికి పాత కక్షలు ఉన్నాయని ఆ స్థలములోని 35 సెంట్లు భూమి వ్యవహారం చిలికి చలికి గాలివాన కావడంతో ఎట్టకేలకు పగపంచుకున్న గడికోట విశ్వేశ్వర్ నాయుడు జెసిపి యంత్రంతో చెట్లను పీకి వేశారని పోలీసులు విచారణ చేపట్టి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## "రాజంపేట సబ్ జైలు మరియు బద్వేల్ సబ్ జైలు విజిట్":

జాతీయ న్యాయసవాధికార సంస్థ న్యూఢిల్లీ మరియు గౌరవ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి సూచనల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కడప వారు రాజంపేట సబ్ జైలును మరియు బద్వేల్ సబ్ జైలును విజిట్ చేయడం జరిగినది. ఈ సందర్భంగా జైలు పరిసరాలను, వసతి గదులను, వంటగదిని, టాయిలెట్స్ లను, రిజిస్టర్లను పరిశీలించడం జరిగినది. ఖైదీలకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మరియు బద్వేల్ సబ్ జైల్ సూపర్ సూపరింటెండెంట్ లు మరియు ఖైదీలు పాల్గొన్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై నిఘా



దువ్వూరు, మే 30, ప్రభాతవార్త:
మండల పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ఎప్పటికప్పుడు పోలీస్ నిఘా ఏర్పాటుచేశామని ఎస్ఐ శ్రీనివాసులు అన్నారు. మంగళవారంసార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఫలితాలు వస్తున్నాయి కాబట్టి గ్రామాలపై గట్టి నిఘా ఏర్పాటుచేశామన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాల్లో పోలీస్ సిబ్బందిపర్యటిస్తూ ఆ గ్రామాల్లోని ముఖ్య నాయకలకు కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నామన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత ఎవరూ కానీ ఊరేగింపులు, బాణాసంచాకాల్చరాదని తెలిపారు. ఎన్నికల నిబంధనలు జూన్ 6వ తేది వరకు ఉంటాయని అందువల్ల రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు ప్రశాంతంగా ఉండాలన్నారు. ఏవైనాసమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఎన్నికల ఫలితాలు అనంతరం గొడవలకు దిగితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతిరోజు2,3 గ్రామాల్లో పర్యటిస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకులకు కౌన్సిలింగ్‌నిర్వహిస్తున్నామన్నారు.

# బాధ్యతలపై స్పష్టంగా ఉత్తర్వులు జారీ

### జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్

రాయచోటి మే 30:
సార్వత్రిక ఎన్నికల సందర్భంగా అప్పగించిన కౌంటింగ్ విధులను చిత్తశుద్ధితో బాధ్యతగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం.అభిషిక్త్ కిషోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం రాయచోటి కలెక్టరేట్ లోని స్పందన హాలులో... నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓ లు, వివిధ శాఖల జిల్లా నోడల్ అధికారులు, రెవిన్యూ సిబ్బంది తదితరులతో కౌంటింగ్ ప్రక్రియలో భాగంగా వివిధ అంశాలలో అధికారులు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలు, తీసుకోవలసిన చర్యలపై జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియను ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా సాఫీగా పూర్తి చేసేందుకు అధికారులందరూ చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. వివిధ అంశాలలో ప్రతి అధికారికి వారు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై స్పష్టంగా ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్లు కౌంటింగ్ ఏజెంట్లు, కౌంటింగ్ సూపర్వైజర్లు అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, వీరితోపాటు వివిధ విభాగాలలో విధులు నిర్వర్తించాల్సిన అధికారులు సిబ్బంది అందరికీ ఐడి కార్డులు జారీ చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలో మీడియా ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం మరియు పార్లమెంటు సెగ్మెంట్ నుంచి రౌండ్ వారి ఫలితాలను ఎప్పటికప్పుడు మీడియా కేంద్రానికి పంపాలని సంబంధిత ఆర్ఓ లను ఆదేశించారు. ఎట్టి పరిస్థితులలో కౌంటింగ్ జరుగుతున్న హాలులోకి అనుమతించిన వారు తప్ప ఎవ్వరు మొబైల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని, దీనిని కట్టుదిట్టంగా అమలు చేయాలని సూచించారు. కౌంటింగ్ కేంద్రంలో ఫుడ్ అరేంజ్మెంట్స్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ పనులను పటిష్టంగా పూర్తి చేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రాలలో మరియు చుట్టుపక్కల ప్రదేశాలలో పరిశుభ్రంగా ఉండేలా శానిటేషన్ పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి చేయాలని చెప్పారు.

## ఎన్నికల సమయంలో

# సందట్లో సడే మియా

నెంబర్లో స్థానిక నేత ఒకరు అక్రమంగా నిర్మాణాలు చెప్పడంతో అభ్యంతర వ్యక్తం అయింది. రెవెన్యూ, పోలీస్ అధికారులు రంగ ప్రవేశం చేసి అక్రమ నిర్మాణాలను అడ్డుకున్నారు. పరిస్థితి చేయి దాటి పోతుండడంతో 144 సెక్షన్ కూడా విధించారు. ఈ వివాద స్థలం సమీపంలోనే అధికార పార్టీకి చెందిన నేతలు ప్రభుత్వ స్థలాన్ని కాజేశారు. ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి రెండు గ్రామపంచాయతీలకు చెందిన నేతలు సొమ్ము చేసుకున్నారు. అధికారులకు ముడుపులు అందజేశారు. స్థానికంగా ఉన్న నేతలకు, పక్కనే ఉన్న లక్షుంపల్లి పల్లి గ్రామానికి చెందిన నేతలకు మధ్య ఆర్టిక లావాదేవీలతో ముడుపులు చేతులు మారడంతో అక్రమణలకు అడ్డు లేకుండా పోయింది . ప్రభుత్వ స్థలంలో ఏకంగా షాపింగ్ కాంప్లెక్స్ ని నిర్మించారు. అంతేకాకుండా వెనుక కూడా ఆక్రమించి దర్జాగా ఓ గేటును తమ స్థలమే అన్నట్టు ఏర్పాటు చేశారు. ఇక్కడ కూడా ఇల్లు నిర్మించేందుకు రంగం సిద్ధం చేశారు. ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్న అటు గ్రామపంచాయతీ అధికారులు కానీ, ఇటు సచివాలయ సిబ్బంది కానీ నోరు మెదిపిన పాపాన పోలేదు. ఇక్కడ పనిచేసిన అధికారులకు కొందరికి ముడుపులు అందడంతో కొత్తగా ఎన్నికల సమయంలో బాధ్యతలు స్వీకరించిన రెవెన్యూ అధికారులు తమకేమీ అన్నట్లుగా పట్టించుకోలేదు. ఫలితంగా ప్రభుత్వ స్థలం ఆక్రమణకు గురి అయింది. ఇకనైనా రెవిన్యూ ఉన్నతాధికారులు ప్రభుత్వ స్థలాన్ని కాపాడేందుకు చర్యలు తీసు స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించకపోతే ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నారు.



కాంప్లెక్స్ వెనకే మరలా ఆక్రమించి గేటు ఏర్పాటు చేసిన దృశ్యం